

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం 24 నవంబర్ 2025 6 పేజీలు

సూర్య 19వ వసంతంలోకి


# ఇక మీదట..

# మీ సేవ.. మీ.. మొబైల్‌లోనే!



**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**

తెలంగాణ ప్రభుత్వము ప్రజలకు పెద్ద శుభవార్తను అందించింది. ఇకపై కాస్ట్, ఇన్‌కమ్, రెసిడెన్స్ వంటి ఏ సర్టిఫికెట్ కావాలన్నా మీసేవా కేంద్రాలకు వెళ్లి గంటల తరబడి క్యూలో నిలబడాల్సిన అవసరం లేకుండా నేరుగా ఫోన్‌లోని వాట్సాప్ ద్వారానే పొందే సౌకర్యాన్ని ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొస్తోంది. ఈ నూతన డిజిటల్ సేవలను ఇటీవల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు లాంఛనంగా ప్రారంభించారు. ప్రజలకు మరింత పారదర్శక, వేగవంతమైన, సులభమైన సేవలు అందించాలనే లక్ష్యంతో రూపొందించిన ఈ వ్యవస్థలో 80969 58096 వాట్సాప్ నంబర్‌కు సందేశం పంపితే, సర్టిఫికెట్ల దరఖాస్తు, స్టేటస్ చెక్, ఆమోదం లేదా నిరాకరణ సమాచారం, చివరికి సర్టిఫికెట్ డౌన్‌లోడ్ వరకు అన్నీ వాట్సాప్‌లోనే పూర్తి చేసుకునే అవకాశం లభిస్తుంది.

**- వాట్సాప్ ద్వారా సర్టిఫికెట్ల జారీ ప్రారంభం**

**- సేవలో 8096958096 వాట్సాప్ నంబర్**

2లో

## సౌదీ అరేబియా ఘటనలో మృతిచెందిన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుంది

**- ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



సౌదీ అరేబియాలో మదీనాలో బస్సు అగ్ని ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన 45 మంది యాత్రికుల కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వ ఆదుకుం టుందని ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ అన్నారు. ఆదివారం ఆయన కామారెడ్డి జిల్లా కేంద్రంలో స్థానిక ఆర్అండ్‌బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ధన్యవాదాలు తెలిపారు.సౌదీ అరేబియాలోని మదీనా సమీపంలోని బస్సు అగ్నిప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన 45 మంది ఉమ్రా యాత్రికులు ప్రాణాలు కోల్పోయిన విషాద సంఘటనను మీరు సత్వరంగా నిర్ణయాత్మకంగా నిర్వహించడం పట్ల మీకు ప్రత్యేక ధన్యవాదాలు ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలు దుఃఖం ఉన్న సమయంలో, మీ స్పష్టమైన ఆదేశాలు బాధిత కుటుంబాలకు చాలా అవసరమైన సహాయాన్ని అందించాయి. మీ సూచనల మేరకు, (మిగతా 2లో)

## బీసీలు ఐక్యంగా నిలిస్తేనే రాజకీయ శక్తి పెరుగుతుంది

**- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్**

**- డీఎస్ నా రాజకీయ గురువు అని వెల్లడించిన మహేష్ గౌడ్**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

బీసీ వర్గాలు ఒకే వేదికపై కలిసికట్టుగా పనిచేస్తే మాత్రమే రాష్ట్ర రాజకీయాల్లో తమ శక్తి పెరుగుతుందని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఆదివారం నగరంలో జరిగిన నిజామాబాద్ మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహేష్ గౌడ్ మాట్లాడుతూ, ధర్మపురి శ్రీనివాస్ తన రాజకీయ గురువని, ఆయన చూపిన మార్గదర్శకత్వమే తన రాజకీయ ప్రయాణానికి బలమని చెప్పారు. డీఎస్ ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ ఎప్పటికప్పుడు బీసీలకు ప్రాధాన్యం ఇస్తోందని వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా డీసీసీ అధ్యక్షుల నియామకంలో 17 పదవులను బీసీలకు కేటాయించడం, మొత్తం పార్టీ కమిటీల్లో 75 శాతం బాధ్యతలను బీసీ, ఎస్సీ, ఎస్టి వర్గాలకు ఇవ్వడం ద్వారా సామాజిక న్యాయం సాధించేందుకు కాంగ్రెస్ ముందంజ వేసిందని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ నిర్ణయం దేశ రాజకీయ చరిత్రలో (మిగతా 2లో)






## రిటైర్డ్ ఉద్యోగులు సమాజానికి ఆదర్శం..

**- ఎమ్మెల్యే దన్ పాల్ సూర్యనారాయణ..**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

తెలంగాణ ఆల్ పెన్షనర్స్ & రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ వారి నిజామాబాద్ జిల్లా 3వ మహాసభలు ఘనంగా నిర్వహించబడాయి. ఈ మహాసభలకు నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్య ధన్‌పాల్ సూర్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ సేవలో కీలక పాత్ర పోషించి రిటైర్ అయిన ఉద్యోగులు సమాజానికి అమూల్యమైన అనుభవం, విజ్ఞానం, శిక్షణ కలిగిన వనరులని పేర్కొన్నారు. ప్రభుత్వం నడిచే ప్రతి శాఖలోనూ తమ సేవతో ప్రజల జీవితాలను సానుకూలంగా మార్చినవారే పెన్షనర్లు అని అభివర్ణించారు. అదే సందర్భంలో ఆయన ప్రత్యేకంగా పిలుపునిస్తూ అన్నారు."రిటైర్డ్ ఉద్యోగులు సమాజానికి ఆదర్శం. మీరు నేరుగా కార్యాలయాల్లో పనిచేయకపోయినా, సేవ మనసు మాత్రం ఎప్పటికీ ఆగకూడదు. పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాలు, (మిగతా 2లో)

# ఇక మీదట.. మీ సేవ.. మీ.. మొబైల్‌లోనే!

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**

దరఖాస్తుదారులు ఇకపై పదేపదే మీసేవ కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, ఇంట్లోనే, పనుల మధ్యలోనే అవసరమైన పత్రాలను పొందగలరు. ప్రజల సమయం, ప్రయాణ ఖర్చు ఆదా కావడం, దరఖాస్తు ప్రక్రియలో అవాంఛిత ఆలస్యం తగ్గడం ఈ సేవల ప్రధాన ప్రయోజనాలు. తెలంగాణ డిజిటల్ గవర్నెన్స్ దిశగా ఇది మరో ముందడుగుగా నిలుస్తుందని ప్రభుత్వం వెల్లడించింది.మెటా, మీసేవ సంయుక్త భాగస్వామ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మీసేవ సర్వీసెస్ ఆన్ వాట్సప్ ను అందుబాటులోకి తెచ్చింది.మీసేవ ద్వారా అందించే 38 ప్రభుత్వ విభాగాలకు చెందిన 580 కి పైగా పౌర సేవలను తాజాగా వాట్సప్ ద్వారా ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. ప్రస్తుతం ఈ సేవలు ఆంగ్లంలో అందుబాటులో ఉన్నాయి. రాబోయే రోజుల్లో ఇతర ప్రభుత్వ విభాగాలకూ సేవలకు విస్తరించనున్నారు.



## ఇందిరమ్మా చీరాల పంపిణి

**సూర్య బాల్కొండ**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జరుపుతున్న ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమం సందర్భంగా ఆదివారం బాల్కొండ మండలం వన్నెల్ బి గ్రామంలో కాంగ్రెస్ బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ఆదేశాల మేరకు మహిళలకు చీరలు పంపించడం జరిగింది ఈ కార్యక్రమం వివోఏ, ఏపీఎం, సీసీ లు కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు ఎల్లన్న గారి చిన్న దేవేందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆర్మూర్ రాజు, గాదేపల్లి రాజు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోధన్ నియోజకవరంలో ఇందిరమ్మ చీరల పంపిణీ.

**సూర్య బోధన్**



మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని మహిళలకు ర్యాష్ట ప్రభుత్వం చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం బోధన్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి వారి గ్రామాలలో ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్పంగా పిసిసి డెలిగేట్ గంగా శంకర్ మాట్లాడుతూ మహిళల సంక్షేమం, అభ్యున్నతి ఒక్క కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మహిళలు ఆర్దికంగా మెరుగుపడడానికి కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి మహిళల అభ్యున్నతికి పాటుపడుతున్న విషయం అందరికీ తెలిసిందేన న్నారు.ఈ కార్యక్రమంలో డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ బాల బాలికల కబడ్డీ జట్ల ప్రాబబుల్స్ ఖరారు

**సూర్య ఇందూర్**

బాలికల ఇంటర్ డిస్ట్రిక్ట్ కబడ్డీ ఛాంపియన్షిప్ త్వరలో నల్గొండ జిల్లాలో డిసెంబర్ 2 తేదీ నుండి 4 తేదీ వరకు జరిగే మరియు జూనియర్ బాయ్స్ తేదీ 5 డిసెంబర్ నుండి7 తేదీ వరకు మహబూబ్నగర్ జిల్లాలో బాలుర ఇంటర్ డిస్ట్రిక్ట్ కబడ్డీ ఛాంపియన్షిప్ కొరకు నిజాంబాద్ జిల్లా బాలబాలికల కబడ్డీ జట్లను ఈరోజు ప్రాబబుల్ ఖరారు చేయడం జరిగిందని , త్వరలో బాల బాలికలకు క్యాంపు నిర్వహించి ఫైనల్ జట్లను ఖరారు చేస్తామని,నిజాంబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఏ. లింగయ్య, కే.గంగాధర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.బాలికల సెలక్షన్ కమిటీలో గంగాధర్ పిడి జ్యోతి, పిడి కవిత,పిడి బాలికల ఎంపికలు నిర్వహించారు బాలుర ఎంపికలు వేల్పూర్ శ్రీనివాస్, బాదుగున గంగారెడ్డి సెలక్షన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్రీడా పోషకులు సాయి గౌడ్, బోరిగం గంగారెడ్డి, కబడ్డీ కోచ్ ప్రశాంత్ కుమార్, రాజ్ కుమార్,సీనియర్ పిడి రాజేందర్, హరి చరణ్,అనురాధ,అన్వేష్, సాయిలు,అనిల్,వినోద్, శ్రీకాంత్, రాజేష్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.
ఇందులో భాగంగా వేల్పూర్ మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం నర్సారెడ్డి పచ్చల నడుకుడా గ్రామంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి రామన్నపేట గ్రామంలోని కాంగ్రెస్ నాయకులు తదితర గ్రామాలలో చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మహిళలకు ఎన్నో రకమైన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని మహిళలకు రేవంతన్న కానుకగా చీరలు పంపిణీ చేయడం, మహిళలకు ఉచిత బస్సు కార్యక్రమం, ఉచిత విద్యుత్తు, సన్న రకం బియ్యం, పంపిణీ 2 లక్షల వరకు ఉచిత లోన్ బీమా, 10 లక్షల వరకు ఉచిత ప్రమాద భీమ కార్యక్రమాలను ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేయడం జరిగిందన్నారు. మహిళలు అందరినీ కోటీశ్వరులు చేయాలని లక్ష్యసాధనలో ముందుకెళ్ళని జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ గౌరయి నరేందర్, సహకార సంఘం డైరెక్టర్ ఏలేటి రాజేందర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు రమేష్, రాజేందర్, పన్నాల రాజేశ్వర్, లావణ్య, లహరి, ఏపి ఎం భక్తుల మాణిక్యం, సీసీ వెన్న మురళి, గ్రామ అధ్యక్షులు పన్నాల మల్లేష్ ,జిల్లా జనరల్ సెక్రటరీ దామోదర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, మండల కోశాధికారి యూత్ కాంగ్రెస్ నాయకులు సతీష్, గ్రామ సంఘ మహిళలు వివోలు పాల్గొన్నారు.

## ఘనంగా ముత్యాలమ్మ బోనాల పండుగ

**సూర్య రెంజల్**



శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ నాలుగవ వార్షికోత్సవం సందర్భంగా ఘనంగా బోనాల పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆదివారం మండల కేంద్రంలో గ్రామ దేవత అయినటువంటి శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ అమ్మవారికి ఉదయం నుండి అభిషేకాలు, పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని వేద పండితుల మంత్రోచ్చరణల ద్వారా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అమ్మవారికి బోనాల పండుగను పురస్కరించుకొని గ్రామంలోని ఆయా కులాల ఆధ్వర్యంలో బోనాలను తీసి, అమ్మవారికి నైవేద్యం సమర్పించి, ఏటలను బలి చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని వివిధ కులాల పెద్ద మనుషులు,ఆలయ కమిటీ నిర్వాహకులు, సభ్యులు, దంపతులు, మహిళలు భక్తులు పాల్గొన్నారు.



## రోగులకు పనులు పంపిణీ

**సూర్య- నవీపేట్**

పుట్టపర్తి సత్య సాయిబాబా శత జయంతి వేడుకలను ఆదివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భక్తులు దేవేందర్ మాట్లాడుతూ. మన ముందు నడయాడిన దైవం భగవాన్ శ్రీ సత్య సాయి బాబా అన్నారు. బాబా శతజయంతిని పురస్కరించుకొని ఆయన చూపిన సేవ మార్గాన్ని అనుసరిద్దామని కోరినారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సౌదీ అరేబియా ఘటనలో మృతిచెందిన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుంది

(మొదటి పేజి తరువాయి)

ఆలస్యం లేకుండా ప్రత్యేక హెల్ప్ లైన్ కౌంటర్ ఏర్పాటు చేశారు. బంధువులకు సహాయం చేయడానికి హెల్ప్‌లైన్ నంబర్‌లు విడుదల చేయబడ్డాయి. బాధిత కుటుంబాలను వ్యక్తిగతంగా సందర్శించి ఆదుకునేందుకు కాంగ్రెస్ సీనియర్ నేతలు, ప్రభుత్వ అధికారుల బృందాన్ని నియమించారు. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖతో ప్రత్యేకంగా మాట్లాడి. సౌదీ అరేబియాలోని భారతీయ అధికారుల పూర్తి సహకారాన్ని అందేలా చేశారు. అదే రోజు, రాష్ట్ర మంత్రివర్గం ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియాను ప్రకటించారు.తెలంగాణ ప్రభుత్వం కుటుంబ సభ్యులను అధికారిక ప్రతినిధి బృందంతో పాటు అన్ని ఖర్చులను భరించి సౌదీ అరేబియాకు వెళ్లడానికి ఏర్పాటు చేశారు.మీరు సరైన సమయంలో స్పందించి జోక్యం తీసుకున్నందుకు ధన్యవాదాలు , మస్జిద్-ఎ-నబావిలో సలాత్ అల్-జనాజా తర్వాత మదీనాలోని జన్నతుల్ బాకీలో హైదరాబాద్ ఉమ్రా యాత్రికుల అంత్యక్రియలు గౌరవప్రదంగా నిర్వహించబడ్డాయి. బాధిత కుటుంబాల బాధను ఎవరు తీర్చలేనిది కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వారికి సహాయ సహకారాలు అందించి వారికి అండగా ఉన్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కైలాస శ్రీనివాసరావు మాజీ మండల అధ్యక్షులు గూడెం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు నిమ్మ దామోదర్ రెడ్డి గంగాధర్ నీ సందీప్ మండల నీ సందీప్ పండ్ల రాజు గోనె శ్రీనివాస్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీసీలు ఐక్యంగా నిలిస్తేనే రాజకీయ శక్తి పెరుగుతుంది

(మొదటి పేజి తరువాయి)

నిలిచిపోయే సంస్కరణగా పేర్కొన్నారు. బీసీ కులాల మధ్య ఐక్యత అత్యవసరమని మహేష్ గౌడ్ పిలుపునిచ్చారు. బీసీలు విభజనలో కాకుండా ఐక్యతలో ఉండాలి. అప్పుడు మాత్రమే తమ సామాజిక, రాజకీయ బలం పెరుగుతుందని వ్యాఖ్యానించారు. మున్నూరు కాపు సామాజిక వర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్ నిబద్ధతతో పనిచేస్తోందని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలు మరియు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో మున్నూరు కాపులకు తగిన ప్రాధాన్యం లభించేలా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి సంజయ్ నిజామాబాద్ మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. కొత్తగా నియమితమైన కార్యవర్గ సభ్యులు కూడా బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమానికి సంఘ పెద్దలు, నాయకులు, యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## రిటైర్డ్ ఉద్యోగులు సమాజానికి ఆదర్శం..

(మొదటి పేజి తరువాయి)

అవగాహన కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణ, విద్యా సహాయం, సేవా కార్యక్రమాలు తరచుగా నిర్వహించాలి. మీ అనుభవం, సాయం, మార్గదర్శనం సమాజానికి చాలా అవసరం.” అలాగే, “సామాజిక సేవ మాత్రమే కాదు, ప్రజల్లో ఏకతా, బాధ్యత, అభివృద్ధి భావనలను పెంపొందించేందుకు రిటైర్డ్ ఉద్యోగులు ముందుండాలి. యువతకు మార్గదర్శకులుగా నిలిచి, వారి జీవితాల్లో స్ఫూర్తి నింపే కార్యక్రమాలు చేపట్టాలి” అని ఎమ్మెల్యే ప్రత్యేకంగా సూచించారు.కార్యక్రమంలో పెన్షనర్ల సమస్యలు, ఆరోగ్య భద్రత, పింఛన్ సంబంధిత అంశాలు, ప్రభుత్వానికి సమర్పించాల్సిన అభ్యర్ధనలు వంటి విషయాలపై చర్చ జరిగింది. అసోసియేషన్ ప్రతినిధులు తమ అభ్యర్ధనలను ఎమ్మెల్యే కి అందజేశారు. వాటిని సంబంధిత శాఖల వద్ద ప్రాతినిధ్యం వహించి పరిష్కారం కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే గారు హామీ ఇచ్చారు. మహాసభలకు అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శులు, జిల్లాలోని వివిధ శాఖల రిటైర్డ్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నాగిరెడ్డిపేట్ లో ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ.

**సూర్య నాగిరెడ్డిపేట్**



మండలంలోని నాగిరెడ్డిపేట్ గ్రామంలో ఆదివారం గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులకు ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేసినట్లు కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ ఠాగూర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. మహిళలను ఆర్థికంగా, సామాజికంగా ఉన్నత స్థానంలో నిలబెట్టడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సాయ గౌడ్, హనుమాన్లు, షకిల్ , ప్రవీణ్ , గ్రామ మహిళా సంఘం సభ్యులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెరవే ఆధ్వర్యంలో అక్షర శిల్పాలు నరస శతకం పుస్తకాల ఆవిష్కరణ

## - తెరవే అధ్యక్షులు గఫూర్ శిక్షక్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

శాస్త్రీయ ఆలోచనల పద్య సమాహారం అక్షర శిల్పాలు నరస శతకం పుస్తకాల్లో సామాజిక సమస్యల పరిష్కారం కోసం రాసిన పద్యాలు ఆలోచింప చేశాయని వివేచనాత్మకమైన విధానం ఈ పద్యాల్లో కనిపిస్తున్నదని సమాజంలో పేరుకుపోతున్న మూఢనమ్మకాలను మత విశ్వాసాలను పారద్రోలే విధంగా శాస్త్రీయమైన దృక్పథంతో మానవీయ కోణంలో ఈ పుస్తకాల్లోని పద్యాలు ఉన్నాయని ముఖ్య అతిథి డాక్టర్ జి లచ్చయ్య అన్నారు.తెలంగాణ రచయితల వేదిక కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో కామారెడ్డి లోని రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో ప్రముఖ పద్య కవి కాశ నరసయ్య రాసిన అక్షర శిల్పాలు నరస శతకం పుస్తకాలను ఆవిష్కరించారు. అక్షర శిల్పాలు పుస్తకాన్ని ప్రముఖ గజల్ కవి సూరారం శంకర్ ఆవిష్కరించగ నరస శతకం పుస్తకాన్ని



ఎనిశెట్టి గంగా ప్రసాద్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పుస్తకాల్లో శాస్త్రీయమైన ఆలోచనలు ఎక్కువగా ఉన్నాయని సామాజిక అనుబంధాలు ప్రేమతత్వం నైతిక విలువలు ఈ పుస్తక పద్యాలలో చోటు చేసుకున్నాయని అన్నారు నేటి కాలంలో ప్రేమలు తగ్గిపోయి స్వార్థభావం పెరిగి సత్యం కనిపించకుండా పోతున్నదని కవులు ఆవేదన చెందారు నైతిక విలువలను పెంపొందించే విధంగా ఈ పుస్తకాలు ఉన్నాయని తెరవే జిల్లా అధ్యక్షులు గఫూర్ శిక్షక్ అభిప్రాయపడ్డారు గోపు నందిని ఏ రంగాచారి పుస్తకాలను సమీక్షించారు సామాన్యుల ఆలోచనలకు అక్షర రూప నిర్మాణం చేసిందే అక్షర శిల్పాలు పుస్తకమని నరస శతకంలో సగటు మనిషి బాధలు సమస్యలను ప్రస్తావించారని అన్నారు ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం కామారెడ్డి యూనిట్ అధ్యక్షులు అర్జున్ రావు కార్యదర్శి మహమూద్ అలీ విశిష్ట అతిథులుగా గజల్ కవి సూరారం శంకర్ ఎని శెట్టి గంగా ప్రసాద్ వి హనుమంత రెడ్డి ఈశ్వర్ గౌడ్ తెరవే బాధ్యులు నాగభూషణం కాసర్ల రామచంద్రం శేషారావుజి నవీన్ రెడ్డి ఎంబారి లింగం విశ్రాంత ఉద్యోగులు దయాకర్ రావు సలాం ఖాన్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం పుస్తక కర్త కాశ నరసయ్యను కవులందరూ కలిసి సన్మానించారు.

# సిసి డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన

**సూర్య బాన్సువాడరూరల్**



మండలంలోని తాడ్కోల్ గ్రామ పరిధిలోని రాజారాం దుబ్బా ప్రాంతంలో రూ. 86 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి డ్రైనేజీ నిర్మాణ పనులకు ఆదివారం శంకుస్థాపన జరిగింది. కార్యక్రమానికి రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ ముఖ్య అతిథి గా హాజరయ్యారు. సమా వేశంలో బాలరాజు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం విస్తృతమైన పథకాల ను అమలు చేస్తున్నదని తెలిపారు.ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయా ణం,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫ రా,పేదలకు ఇంది రమ్మ ఇళ్ల పంపిణీ వంటి పథకాల ద్వారా కాంగ్రెస్సు ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెర వేర్చుతోంది అని పేర్కొన్నారు.కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, సొసైటీ చైర్మన్ గంగుల గంగారం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు నార్ల సురేష్ గుప్తా,నార్ల రవీందర్,మాజీ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, నాయకులు గోపాల్ రెడ్డి, పిట్ల శ్రీధర్, ఎజస్, కుమ్మరి రాజు, గంగాధర్, లక్ష్మ గౌడ్, వెంకట్ రెడ్డి, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ విగ్రహావిష్కరణను

# విజయవంతం చేయాలి

## - పి డి ఎస్ యు ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు బాలరాజ్

**సూర్య,బీర్కూర్**



స్థానిక బీర్కూరు మండల కేంద్రం లోని సొసైటీ చౌరస్తాలో భగత్ సింగ్ విగ్రహావిష్కరణ విజయవంతం చేయాలని పిడిఎస్ యు ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు బాలరాజ్ తెలిపారు. ఆదివారం సొసైటీ చౌరస్తాలో విగ్రహావిష్కరణకు సంబంధించి కరపత్రాలను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం అతి చిన్న వయస్సు నుండి బ్రిటిష్ వారిపై పోరాటం చేసిన గొప్ప వీరుడు భగత్ సింగ్ అని, బ్రిటిష్ ప్రభుత్వం ప్రజలపై పెత్తనం, అరాచకాలతో మన దేశం యొక్క సంపదను కోల్ల కొడుతుంటే బ్రిటిషూలపై భగత్ సింగ్ విరుచుకుపడ్డారని తెలిపారు. అనేక రూపాల్లో పోరాటాలను కొనసాగించి నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ఆయన పోరాటం స్ఫూర్తికి నిదర్శనంగా బీర్కూరు చౌరస్తాలో భగత్ సింగ్ విగ్రహావిష్కరణ చేపడుతున్నా మని, విద్యార్థులు యువకులు అదిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎస్పి జిల్లా అధ్యక్షులు మావూరం శ్రీకాంత్, ఫ్రెండ్స్ యూత్ సభ్యులు వినోద్, అరవింద్, సాయి పాల్గొన్నారు.

# కేజీబీవీలో సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ట

**సూర్య రాజంపేట**



రాజంపేట కేజీబీవీ పరిధిలో ఆదివారం సరస్వతి దేవి విగ్రహ స్థాపన కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెమో పూర్ణచందర్ రావు, ఎంపీడీవో బాలకృష్ణ, గ్రామ నిర్వాహకులు, AAPC సభ్యులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. కేజీబీవీ బోధన, బోధనేతర సిబ్బంది సమక్షంలో రిబ్బన్ కట్ చేసి విగ్రహాన్ని ప్రతిష్టించారు. విద్యార్థుల మేధో వికాసానికి ఇది శుభ సూచకమని నాయకులు తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ల చీరల పంపిణీ కార్యక్రమం

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల కేంద్రం లోని ఎంపీడీవో కార్యాలయంలో ఆదివారం మహిళలకు ఇందిరమ్మ ఇళ్ల చీరలను కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. ఎంపీడీవో బాలకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ప్రజలకు చేరేలా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ స్ఫూర్తితో మహిళా శక్తికి ప్రాధాన్యం ఇస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని నాయకులు పేర్కొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

## -పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు, ఎమ్మెల్సీ ఎమ్మెల్యే, కలెక్టర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



ఆర్మూర్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు ఆదివారం జిల్లా పాలనాధికారి టి.వినయ్ కృష్ణారెడ్డితో కలిసి ప్రజాప్రతినిధులు శంకుస్థాప నలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి, శాసన మండలి సభ్యులు బి.మహేష్ కుమార్ గౌడ్, ఆర్మూర్ శాసన సభ్యులు పైడి రాకేష్ రెడ్డి తదితరులు అభివృద్ధి పనులకు భూమి పూజలు చేశారు. ఆంధ్రనగర్ నుండి ఇందిరానగర్ మీదుగా లక్నపూర్ వరకు రూ. 2.28 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న బీ.టీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా నందిపేట్ శివారులో జన్నేపల్లి మెయిన్ రోడ్డు నుండి లక్కంపల్లి,చింరాజ్ పల్లి మీదుగా తల్వేద వరకు రూ.6.93 కోట్లతో చేపట్టనున్న ఆర్ అండ్ బీ రోడ్డు విస్తరణ పనులకు, ఐలాపూర్ గ్రామంలో రూ. 2.45 కోట్లతో నూతనంగా నిర్మించనున్న ఎస్సీ బాలుర హాస్టల్ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ప్రతీ చోట ప్రజాప్రతినిధులను, కలెక్టర్ ను ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాలలో స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు రాజన్న కుమారుడి వివాహానికి హాజరైన జిల్లా కలెక్టర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి ప్రభుత్వ కలెక్టర్ కార్యాలయంలో పనిచేసిన రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు రాజన్న తన కుమారుడి వివాహానికి పలు అధికారులు ఉన్నతాధికారులు హాజరయ్యారు.రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు రాజన్న కుమారుడి వివాహ వేడుకలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై వధూవరులను ఆశీర్వదిస్తూ, వారి దాంపత్య జీవితం ఆనందం, సౌభాగ్యం సంపదతో నిండి ఉండాలని ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ తో పాటు ఇతర అధికారులు అనధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళలకు చీరల పంపిణీ

**సూర్య రాజంపేట**

ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు రాజంపేట మండలంలోని అరగొండ గ్రామంలో మహిళలకు చీరలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ప్రణీత్ రెడ్డి కార్యక్రమాన్ని నిర్వహించారు. చీరల నాణ్యత ఎంతో మెరుగ్గా ఉందని మహిళలు సంతోషం వ్యక్తం చేస్తూ, గతంలో పంపిణీ చేసిన చీరల కంటే ఇవి చాలా మంచి నాణ్యతతో ఉన్నాయని తెలిపారు. చీరల పంపిణీకి సహకరించిన ఎమ్మెల్యే మదన్ మోహన్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు లక్ష్మి, గ్రామ అధ్యక్షుడు చౌదరి రాజు, యూత్ అధ్యక్షుడు వివోలు ఇంద్ర, హేమలత తదితరులు పాల్గొన్నారు.

# రైలు ఢీకొని 80 గొర్రెల మృతి గొర్రెల కాపరి గల్లంతు


**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి పట్టణంలోని రైల్వే ట్రాక్ సమీపంలో ఆదివారం రోజున రైలు ఢీకొని సుమారు 80 గొర్రెలు మృతి చెందినట్లు తెలిసింది రైలు రాకుండా గమనించి వాటిని కాపాడుకునే ప్రయత్నంలో భాగంగా గొర్రెల కాపరి సురేష్ పెద్ద వాగులోకి దూకాడు. ఆయన తో పాటు ఉన్న మరో కాపరి దర్శప్ సుధాకర్ ఈత రాకపోవడంతో వాగులో నీట మునిగి చనిపోయినట్లు తెలిసింది. మృతుని ఆచూకీ కొరకు గజ ఈతగాళ్లు అతని ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు రైల్వే పోలీసులు విషయం తెలుసుకొని సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ

**సూర్య కమ్మర్‌పల్లి**




కమ్మర్ పల్లి మండలం చౌటుపల్లి గ్రామం లోని బిసి హాస్టల్లోని విద్యార్థులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిజామాబాద్ వారి ఆధ్వర్యంలో చైర్మన్ బుస్సా ఆంజనేయులు,బిసి వెల్ఫేర్ అధికారి నరసింహ ఆదివారం 100 దుప్పట్లను పంపిణీ చేశారు.అనంతరం వారు విద్యార్థులతో మాట్లాడి పలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల రెడ్ క్రాస్ చైర్మన్ పొలస మహేశ్వర్,కార్యదర్శి నాయిని పురుషోత్తం,బషీరాబాద్ లక్ష్మ మోహన్, సక్కారం నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరా గాంధీ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం ఆదివారం మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ చేశారు.

**రామేశ్వర్ పల్లి లో.........**

మండలంలోని గ్రామంలో ఇందిర మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం, మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, టిపిసిసి జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, విడిసి అధ్యక్షులు మద్ది సూర్యకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగర్తి రమేష్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ప్రణయ వినోద్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఓల్లెపు శశికుమార్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మహిళలు ఐకెపి సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**బిక్కనూర్ పట్టణంలో.........**

కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో భాగంగా మహిళలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని, ఇందులో భాగంగా ఇప్పటికే మహిళల కోసం 6 గ్యారంటీలు అమలు చేసిందని, టిపిసిసి జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి చెప్పారు. ఆదివారం ఇందిరా మహిళా శక్తి చీరలను ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో సొసైటీ చైర్మన్ గంగల భూమయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్యాల సుదర్శన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అందే దయాకర్ రెడ్డి, పార్టీ నాయకులు విజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

**ఇసన్న పల్లి గ్రామంలో........**

మండలంలోని ఇసన్న పల్లి గ్రామంలో ఇందిరా మహిళా శక్తి చీరలను గ్రామ మాజీ సర్పంచ్ గుడిసె రాములు ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అని రంగాలలో అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో మహిళల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి పథకాలను ప్రారంభించిందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుమల్ స్వామి, యాద గౌడ్ పార్టీ నాయకులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**జంగంపల్లి గ్రామంలో.....**

ఇందిరా మహిళాశక్తి చీరలను గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సార్గు నరేష్ ఆదివారం గ్రామ మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ గొండ్లె సిద్ధరాములు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మమత,మహిళా సమైక్య ఐకెపి స్వాతి, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు గాడి రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండల జనరల్ సెక్రెటరీ ప్రకాష్ గౌడ్, ఉపాధ్యక్షులు సత్యం, గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నరసింహులు,మాజీ సర్పంచ్ నరసింహ యాదవ్,మాజీ ఎంపీటీసి సభ్యురాలు బాల నరసవ్వ, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నిమ్మల లావణ్య,యూత్ అధ్యక్షులు బాబు, గ్రామపంచాయతీ కార్యదర్శి గుడిసె బాబు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**బాగిర్తిపల్లి గ్రామంలో...........**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళల కోసం అందజేస్తున్న ఇందిరమ్మ చీరలను గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ గ్రామ ఉపసర్పంచ్ గంగయ్యగారి నర్సింలు ఆదివారం మహిళా సమైక్య సభ్యులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళలకు చీరలు ఉచితంగా పంపిణీ చేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి గ్రామ మహిళల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**కంచర్లలో..............**

మండలంలోని కంచర్ల గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఆదివారం ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సంఘ అధ్యక్షురాలు కుమ్మరి రాజమణి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి సాయగౌడ్,మాజీ సర్పంచ్ కుమ్మరి చంద్రం, నాయకులు పెంజర్ల శేఖర్ రెడ్డి,గొల్ల మహేందర్, కర్రోళ్ళ మహేందర్, కర్రోళ్ల నవీన్, పోలు మహేందర్,అంబటి కొమ్రాగౌడ్,పెంజర్ల రాంరెడ్డి, ద్యాప సాగర్,గ్రామ సంఘ సి సి గొల్ల వనిత, పెంటల కమల తదితరులు పాల్గొన్నారు

**తిప్పాపూర్ గ్రామంలో........**

మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో ఆదివారం ఇందిరా మహిళా శక్తి చీరలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా పాలన అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, సబ్సిడీ గ్యాస్, ఉచిత కరెంటు, ఇందిరమ్మ ఇండ్లు, పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని, ఇందులో భాగంగా మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు కుంట లింగారెడ్డి, నాయకులు ధర్మయ్య, సిద్ధి రాములు, మహిళా సమైక్య సభ్యులు, గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని పోల్కంపేట్ గ్రామంలో ఆదివారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణల కోసం గ్రామ పంచాయతీ కార్యదర్శి అశ్వక్,కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఇండ్లకు మార్కౌట్ ఇచ్చి భూమి పూజ చేశారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ ఆదేశాల మేరకు గ్రామానికి చెందిన సూరంపల్లి యాదగిరి,చింతకుంట సవిత లకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా ఇంటి నిర్మాణాల కోసం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సమన్వయ కమిటీ సభ్యుడు మణిగిరి నారాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు అజయ్ గౌడ్,సాజిద్ ఖాన్, మాసుల కృష్ణమూర్తి,మాసుల శివకుమార్,తలారి సాయి బాబా,సాకలి రమేష్,కమ్మరి సాయిలు, కీసరి అజయ్,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ మహాసభలను విజయవంతం చేయండి

**సూర్య- నవీపేట్**




ఐద్వా 14వ జాతీయ మహాసభల ను విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి సుజాత ఆదివారం అన్నారు. అనంతరం ఆలిండియా మహాసభల కరపత్రాలను ఆవిష్కరించి మండల నూతన కమిటీని ఏర్పాటు చేశారు. మండల కార్యదర్శిగా నాయక్ వాడి రమ, అధ్యక్షురాలుగా కొండపల్లి పుష్ప, ఉపాధ్యక్షులు సునీత, ఆఫీస్ బేరర్స్ కమిటీ సభ్యులు సునీత, బి లక్ష్మి, ఎస్ కే వహీదా, జె విజయ, కే గంగు, ఎస్కె హైమావతి, బి సావిత్రి తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. జనవరి 25, 26 తేదీలలో హైదరాబాద్ లో జరిగే 14వ జాతీయ మహాసభలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నూతనంగా ఏర్పడిన కమిటీ సభ్యులు మండలంలో స్థానిక సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాటం చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. మహిళలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ అండగా నిలవాలని కోరినారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ జడ్పిటిసి

**- ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి**

**సూర్య నాగిరెడ్డిపేట్**



మండలంలోని వెంకంపల్లి గ్రామానికి చెందిన తిరుపతి రెడ్డి కుమార్తె హారిక వివాహ వేడుకలు ఆదివారం మండలంలోని బంజారా వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో ఘనంగా జరిగింది ఈ మహోత్సవానికి స్థానిక మాజీ జెడ్పిటిసి ఉమన్న గారి మనోహర్ రెడ్డి హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. వారి దాంపత్య జీవితం నూరేళ్లు ఆనందసుఖాలతో నిండిపోవాలని ఆకాంక్షించారు.

## మున్నూరు కాపు పెద్ద సంఘం వంటశాల కు భూమి పూజ

**సూర్య కామారెడ్డి టౌన్.**



రామారెడ్డి మండలంలోని మద్దికుంట గ్రామంలో మున్నూరు కాపు పెద్ద సంఘం కు సంబంధించినటువంటి వంటశాల నిర్మాణానికి గౌరవ శాసనసభ్యులు తాటిపల్లి వెంకటరమణారెడ్డి ఇచ్చిన మాట ప్రకారము కళ్యాణ మండపం కు నిర్మాణం చేయించి ఇస్తానని గతంలో మాట ఇవ్వడం జరిగింది, ఆదివారం రోజున వంటశాల నిర్మాణానికి ఆర్థిక సాయం చేసి భోన్ పూజ చేశారుఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు కార్యదర్శులు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీ

**సూర్య- నవీపేట్**



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలో గల యంచ, నాగేపు ర్, స్టేషన్ ఏరియా, అభంగపట్నం గ్రామాల తోపాటు వివిధ గ్రామా లలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఐకెపి మహిళా సంఘాలతో కలిసి ఆదివారం ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని డ్వాక్రా మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సిందే ధర్మాజీ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు సంక్షేమం, అభ్యున్నతికి పెద్దపీట వేస్తుందన్నారు. మహిళల ఆర్థిక బలోపేతానికి కాంగ్రెస్ ప్రభుత్వం అనేక రకాలైన పథకాలను అమలు చేస్తుందని వెల్లడించారు. వడ్డీ లేని రుణాలను ఇవ్వడంతో పాటు రుణాల మాఫీకి శ్రీకారం చుట్టనున్నట్లు ప్రభుత్వం స్పష్టతను ఇచ్చిన విషయం అందరికీ తెలిసిందేనన్నారు. మహిళా సాధికారిక కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.మండల ఐకెపి మహిళల తరపున సీఎం రేవంత్ రెడ్డి,ప్రభుత్వ ముఖ్య సలహాదారులు,మాజీ మంత్రి,బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీ శ్రీనివాస్, చందరి లక్ష్మణ్, లింగం, విజయ్ కుమార్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

**సూర్య కామారెడ్డి టౌన్.**



ఆదివారం రోజున కామారెడ్డి పట్టణంలో ఇందిరా గాంధీ స్టేడియంలో 22 23 రెండు రోజులలో నిర్వహించినటువంటి రన్నింగ్ , జావలింగ్, జంపింగ్ లో సుమారు 20 మంది క్రీడాకారులు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు , ఈ సందర్భంగా వారిని మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ సభ్యులు అభినందించారు డిసెంబర్ 13 14 తేదీలలో కరీంనగర్లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించబడతాయని అధ్యక్షులు రంజిత్ మోహన్ తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ల కు మార్కట్ చేసిన మున్సిపల్ కమిషనర్ మహేష్

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో మున్సిపల్ కమిషనర్ మహేష్ ఇందిరమ్మ ఇండ్లు మార్కౌట్స్ ఇచ్చారు ఆదివారం ఐదో వార్డ్, ఆరో వార్డు, తొమ్మిదో వార్డులలో ఇందిరమ్మ లబ్ధిదారులకు స్వయంగా మార్కౌట్ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడారు మున్సిపల్ కమిషనర్ మహేష్ ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన మున్సిపల్ కార్యాలయము లో సంప్రదించవచ్చునని తెలోపారు అనంతరం మెప్మా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లింగారెడ్డి పేటలో గల వడ్ల కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు జరపాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్స్ జ్యోతి , శ్రీకాంత్, అంజయ్య అవినాష్, ఆర్పీలు భవాని తదితరులు ఉన్నారు

# బాల్యం గుర్తులను ఎప్పటికీ మర్చిపోలేను

**- తన స్వగ్రామం రహత్ నగర్ లో అభివృద్ధి పనులకు శ్రీకారం - గ్రామాభివృద్ధి 11 ఎకరాల భూమి విరాళంగా ఇచ్చినలి పీసీసీ చీఫ్**

**సూర్య,భీమ్‌గల్**

తను పుట్టిన ఊరిలో బాల్యం తీపి గుర్తులను ఎప్పటికీ మర్చిపోలేని పిసిసి చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.భీమ్‌గల్‌మండలంలో తన సొంత గ్రామమైన రహత్ నగర్ లో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు భారీ గజామాలతో సత్కరించారు.గ్రామాల దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో 50 లక్షలతో నిర్మిస్తున్న దుర్గాదేవి ఆలయ పూజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో తన తండ్రి బొమ్మ గంగాధర్ గౌడ్ రహత్ నగర్ గ్రామంలో దుర్గాదేవి ఆలయ నిర్మించిన విషయాన్ని స్మరించుకున్నారు.తల్లిదండ్రులు చేసిన సేవలు వల్లే నేను ఈ స్థాయికి వచ్చానన్నారు.తను పిసిసి అధ్యక్షుడిని అవుతానని ఎప్పుడూ ఊహించలేదన్నారు.తన గ్రామంతో అనుబంధం చివరి వరకు కొనసాగుతుందని , గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు.



రహత్ నగర్ మీదుగా వెళ్లే టెంపుల్ కారిడార్ కోసం సిఎం రేవంత్ రెడ్డి, సంబంధిత మంత్రితో 380 కోట్లతో నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. టెంపుల్ కారిడార్ తో కరీంనగర్ నిజామాబాద్ మధ్య రహత్ నగర్ గ్రామం సెంటర్ పాయింట్ అవుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ కోసం రహత్ నగర్ గ్రామంలో తన సొంత భూమి పది ఎకరాల భూమిని విరాళంగా ఇస్తానని అన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ ద్వారా ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులకు ఉన్నత విద్యా సౌకర్యాలు లభిస్తాయి అన్నారు. అనంతరం ఇందిరామాల శక్తి చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్లు ఈరవత్రి అనిల్ అన్వేష్ రెడ్డి మానాల మోహన్ రెడ్డి, బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సునీల్ రెడ్డి, ఆర్మూర్ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వినయ్ రెడ్డి,మాజీ ఎంపీపీ కన్నె సురేందర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు స్వామి, డీసీసీ డెలికేట్ కుంట రమేష్, డిసిసి కార్యదర్శి బోజ గౌడ్, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు నాగేంద్ర, బాల్కొండ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చరణ్ గౌడ్, జిల్లా యూత్ నాయకులు వాకా మహేష్, యువ నాయకులు సుంకరి సురేష్, శ్యామ్, అరిగిల జనార్ధన్, సేవాలాల్ తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోనే సంచారులకు సామాజిక న్యాయం

**- అప్పల ప్రసాద్**

**సూర్య- నవీపేట్**

చదువుతోనే సంచార జాతులకు సామాజిక న్యాయం లభిస్తుందని సామాజిక సమరసత వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పల ప్రసాద్ అన్నారు. మండల కేంద్రంలో సంచార జాతులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఆర్థిక సామాజిక స్థితిగతులపై ఆదివారం సర్వే నిర్వహించారు. అనంతరం నిరుపేద కుటుంబాలను గుర్తించి దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అప్పల ప్రసాద్ మాట్లాడుతూ. సంచార జాతుల ప్రజలు సమాజంలో దీనమైన పరిస్థితులలో జీవిస్తున్నారని రాజ్యాంగ హక్కులు సైతం పొందకుండా కొన్ని కులాలు భిక్షాటన చేస్తూ జీవించడం చాలా దౌర్భాగ్యమని అన్నారు. ఇటువంటి పరిస్థితులు మారాలంటే ప్రభుత్వాలు సంచార జాతులను ప్రత్యేకంగా గుర్తించి విద్య, ఉపాధి మరియు ఇండ్లు నిర్మించి ఇవ్వాలని




అన్నారు. సంచార జాతి కులాల పిల్లలను చదివించేందుకు ఉచిత భోజన వసతితో హైదరాబాద్ లో పాఠశాల నిర్వహణ ఉందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పెద్దమ్మల వారు, చిందు కళాకారులు, గంగిరెద్దుల వారి కళా ప్రదర్శన ఎంతగానో అలరించింది. సంస్కృతి సాంప్రదాయాలకు పట్టుకొమ్మలైన సంచార జాతులను కాపాడుకో వాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైన ఉందని అన్నారు. భవిష్యత్తులో ఇటువంటి కులాల అభివృద్ధికి మరింత కృషి చేస్తామని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న సంక్షేమ పథకాలు వారికి అందేలా చూడాలని అన్నారు. గుడారాల్లో ఉంటున్న తమ ఆధార్ కార్డులు భారీ వర్షాల కారణంగా కొట్టుకుపో యాయని కొన్ని సందర్భాల్లో గుడిసెల్లో కాలి బూడిద అయిపోయాయని ఇప్పుడు ఆధార్ కార్డులు లేకపోవడంతో తమ పిల్లలకు చదువు చెప్పించ లేకపోతున్నామని పెద్దమ్మల వారు, దాసరులు గంగిరెద్దులవారు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వీరి సమస్యలపైన జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐడీఎస్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి చిరంజీవి, విశ్వేశ్వర్, సుజన్, జిల్లా అధ్యక్షులు జాదవ్ శరత్, నవీన్ రాజ్, చింతల సాయన్న, సాయరెడ్డి, ప్రవీణ్ కుమార్, మైసయ్య మరియు 21 సంచార కులాల వారు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి నివాళు లర్పించిన ఏఐ ఏవైఎస్ నాయకులు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం బాన్స్ వాడ డివిజన్ ఇబ్రహీం పేట్ గ్రామ అధ్యక్షులు మ్యాదరి శివయ్య ఈ మధ్యనే అకాల మరణం చెందారు.అంబేద్కర్ భావ జాలం ను గ్రామగ్రామనా ప్రచారం చేసిన అంబేద్కర్



వాది అతని మరణవార్త విని అతని కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలియజేయడానిక ఆదివారం రోజున AIAYS జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఇబ్రహీం పేట్ వెళ్ళి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం ఆదివారం రోజున చెప్పి,శివయ్య చిత్రపటానికి పూలమాలలు సమర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించి,కొంత ఆర్థిక సహాయం అందించడంఏఐఏ వైయస్ జరిగింది. ఇందులో ఏఐఏ వైయస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు బొంద రాజ్ కుమార్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బట్టెంకి బాల్ రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బంగారు మైసయ్య,రాష్ట్ర కార్యదర్శి నెర్రె నర్సింలు, డివిజన్ అధ్యక్షులు ప్రశాంత్,డివిజన్ ఉపాధ్యక్షులు మన్నే చిన్న సాయిలు, జిల్లా ఉపాధ్యక్షులు రవి, కొత్త బాది మాజీ సర్పంచ్ సాయిలు,జిల్లా ఉపాధ్యక్షులు తమ్మడి రాజు,మారుతి, పోతరాజు సాయిలు, పాల్వంచ మండల ఉపాధ్యక్షులు బట్ట నరేష్ మరియు నాయకులు పాల్గొన్నారు.

## క్రీడల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే

**సూర్య- నవీపేట్**



మండలంలో గల నాళేశ్వర్ ప్రభుత్వ పాఠశాలలో మండల స్థాయి 69వ ఎస్ జి ఎఫ్ అంతర్ పాఠశాల క్రీడోత్సవాల ప్రారంభోత్సవానికి సోమవారం ఉదయం 9 గంటలకు ప్రభుత్వ ముఖ్య సలహాదారులు స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి హాజరై ప్రారంభిస్తారని ఆదివారం పట్టణ అధ్యక్షులు నేతికుంట భగవాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ముఖ్య సలహాదారులుగా బాధ్యతలు స్వీకరించిన మొదటిసారి మండలానికి రానున్న సుదర్శన్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికి సన్మానించాలని కోరినారు.

## ఒకే రోజు భార్య భర్తలు మృతి

**సూర్య మోపాల్**

మోపాల్ మండలంలోని కులాస్ పూర్ తండా లో విషాదకర సంఘటన చోటు చేసుకుంది. జీవితాంతం కలిసి జీవించిన లకావత్ మురుభాయి (90) శనివారం తెల్లవారు జామున 3 గంటలకు మృతి చెందాగా, అనారోగ్యంతో



ఉన్న ఆమె భర్త మరణవార్త ను తట్టుకోలేక అదే రోజు సాయంత్రం 7గంటలకు కన్ను మూశారు. భార్య భర్తలు ఒకే రోజు మరణించడంతో కుటుంబ సభ్యులు తీవ్ర దుఃఖంతో మునిగిపోయారు గ్రామములోనూ ఈ వార్త తీవ్ర విషదాన్ని నింపిది.

## మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

**సూర్య కామారెడ్డి టౌన్.**




ఆదివారం రోజున కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో కామారెడ్డి జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 10 కిలోమీటర్ల పరుగు పందెంలో 45 మరియు 50 వయసు కేటగిరీలో గెరిగంటి లక్ష్మినారాయణ ( కామారెడ్డి అర్బన్ ) 10 కిలోమీటర్ల దూరాన్ని 46 నిమిషాల్లో పూర్తి చేసి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించి గోల్డ్ మెడల్ సాధించడం జరిగిందిఅలాగే 10 కిలోమీటర్ల దూరాన్ని 48 నిమిషాల్లో కంప్లీట్ చేసి 45 మరియు 50 వయసు కేటగిరిలో 2వ స్థానం లో దండబోయిన నరేందర్ ( రామారెడ్డి ) రిటైర్డ్ ఆర్మీఉద్యోగి మెడల్ సాదించారు. అలాగే 10 కిలోమీటర్ల కేటగిరిలో 10 కిలోమీటర్ల దూరాన్ని 48 నిమిషాల్లో పూర్తి చేసి 35 మరియు 40 వయసు కేటగిరీల్లో దర్మగోని రంజీత్ గౌడ్ ( చిన్న మల్లారెడ్డి ) కానిస్టేబుల్ ఉద్యోగి ప్రథమ స్థానం సాధించి గోల్డ్ మెడల్. సాదించారు.

## ఇందిరమ్మ చీరాల పంపిణీ

**సూర్య మాక్లూర్**



మాక్లూర్ మండల వ్యాప్తంగా ఇందిరమ్మ మహిళా శక్తి చీరాల పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు ఆదివారం పంపిణీ చేశారు.చిక్లీ, ముల్లంగి,వల్లాభపూర్, గుంజీలి,క కల్లెడ,డీకంపల్లి గ్రామాలలో కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ చీరలను మహిళా సంఘాల ఆధ్వర్యంలో మహిళలకు అందజేశారు.ఈ కార్యక్రమాలలో విండో ఛైర్మెన్ అశోక్,డేగ పోశెట్టి, షబ్బీర్, గంగాధర్,బోజన్న,దయాకర్ రావు,మోహన్,సుధాకర్, గంగాధర్ ,శ్రీనివాస్,గంగన్న,హరీష్,మహేష్,శ్రీనివాస్,శివ,వినోద్, పాల్గొన్నారు.

## మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ

**సూర్య రెంజల్**



ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం హర్షనీయమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్, మాజీ జెడ్పిటిసి నాగభూషణ్ రెడ్డి లు అన్నారు. ఆదివారం రెంజల్ మండలంలోని ఆయా గ్రామాలలో మహిళా సమైక్య సంఘాల ఆధ్వర్యంలో గ్రామాలలోని ప్రతి ఒక్క మహిళకు ఇందిర మహిళ శక్తి కార్యక్రమంలో భాగంగా చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఉచిత బస్సు మరియు విద్యుత్తు తో పాటు ప్రతి నిరుపేద కుటుంబానికి సన్న బియ్యాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతుల, మహిళల, ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఎన్నో పథకాలను వినియోగించుకునే విధంగా చర్యలు ప్రభుత్వం చేపడుతుందన్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సాయా రెడ్డి, సాయిబాబా గౌడ్, జావిద్, గయాసుద్దీన్, గంగకృష్ణ, ఎమ్ ఎల్ రాజు, సురేందర్ గౌడ్, కార్తిక యాదవ్, శ్రీనివాస్, ఇంద్రారెడ్డి, సాయిలు, కలిమ్ బేగ్, వెంకట్, రవి, నరసయ్య, సద్దాం, శ్రీకాంత్, సిరాజ్, ఆవేజ్, అలీమ్, ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు, మహిళా సమైక్య సభ్యురాలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకలను పురస్కరించుకుని ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆదివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో అధికారికంగా జయంతి వేడుకలు నిర్వహించారు. వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొని, సత్యసాయి బాబా చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. భగవాన్ సత్యసాయి బాబా జీవిత విశేషాలు, బోధనలు, సేవా నిరతిని గుర్తు చేసుకున్నారు. వేడుకల సందర్భంగా సత్యసాయి బాబా సేవా సమితి ప్రతినిధులు భక్తి గీతాలు ఆలపించారు. సత్యసాయి ప్రబోధనలను చాటుతూ, సేవా కార్యకలాపాలు కొనసాగి



ంచాల్సిన ఆవశ్యకత గురించి నొక్కి చెప్పారు. సమాజానికి సేవ చేయడం, మానవతా విలువలను పాటించడం, ప్రేమ, శాంతి, సత్య, ధర్మ, అహింసా సిద్ధాంతాలను అనుసరించడం భగవాన్ సత్యసాయి బాబా బోధించిన ముఖ్య సందేశాలు అని వక్తలు సూచించారు. ఈ సందర్భంగా సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో మిఠాయిలు, పండ్లు పంపిణీ చేశారు. భగవాన్ సత్యసాయి జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహించడం పట్ల సమితి అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్, ఇతర ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్ రావు, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి పవన్ కుమార్, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి, ఎన్.ఐ.సి అధికారి మధు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు చీరల పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య,లింగంపేట్**

కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు సరఫరా చేసిన చీరలను ఆదివారం లింగంపేట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారగౌడ్ ఆధ్వర్యంలో ఐలాపూర్, పోల్కం పేట్ గ్రామంలో చీరలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు నారాగౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంఘాలకు పెద్ద పీట వేస్తూ మహిళను అనిరంగల్లో ముందుకు తీసుకెళుతుందన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తున్న





చీరల పంపిణీ పై మహిళలు సంతోషం వ్యక్తం చేశారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వాహబ్,తుమ్మలపల్లి శ్రీనివాస్ రెడ్డి,వంజరి ఎల్లయ్య,దూరిశెట్టి అశోక్,భాస్కర్ గౌడ్, బైరయ్య, మణిగిరి నాగరాజు,అజయ్ గౌడ్, మాసుల కృష్ణమూర్తి,సాజిత్,తలారి సాయిబాబా, చాకలి రమేష్, ఎపిఎం వినోద్,పంచాయతీ సెక్రెటరీ అశ్వక్,సీసీలు,గంగరాజు,బాగయ్య,చరణ్ గౌడ్, మహిళా సంఘం లీడర్ భీమవ్వ,వివోలు, నవనీత రాణి,సమత మహిళలు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మండలంలో ఇందిరమ్మ చీరల పంపిణీ

**సూర్య కమ్మర్ పల్లి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర మహిళల కోసం ఇందిర మహిళ శక్తి చీరల పంపిణీతో మహిళలకు ఆత్మ గౌరవం పెరుగుతుందని కమ్మర్ పల్లి ఏఎంసి చైర్మన్ పాలెపు నర్సయ్య,వైస్ చైర్మన్ సుంకేట బుచ్చన్న,మండల అధ్యక్షుడు సుంకేట రవి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ చీరల పంపిణీ మహిళల ఆత్మ గౌరవాన్ని ఇనుమడింపజేసేలా సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తుందని అన్నారు. మండలంలోని అన్ని గ్రామీణ ప్రాంతాల మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం ఐకెపి ఆద్వర్యంలో చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. మహిళల ఉన్నతి కోసం ఆత్మగౌరవానికి ప్రతీకగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ఆడబిడ్డలకు నాణ్యమైన చీరలను ప్రత్యేకంగా తయారు చేయించి పంపిణీ చేస్తుందని అన్నారు. అనంతరం ఐకెపి ఏపిఎం గొపు కిరణ్ కుమార్ మాట్లాడుతూ మొత్తం మహిళ సభ్యులు 9,899 చీరల పంపిణీ చేయవలసి ఉండగా, 8,400 మంది మహిళలకు చీరలను పంపిణీ చేసినట్లు చెప్పారు. ఇంకా చీరలు పంపిణీ చేయవలసినవి 1,499 మంది మహిళలు ఉన్నట్లు తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు చీరలు పంపిణీ చేయడం జరుగుతుందనీ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మంగళవారం వరకు పంపిణీ పూర్తి చేయడం జరుగుతుందన్నారు. మహిళ సంఘాలలో లేని వారికి కూడా చీరలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిప్పిరెడ్డి శ్రీనివాస్,బుచ్చి మల్లయ్య, బోనగిరి లక్ష్మణ్,సుంకరి విజయ్ కుమార్, అవారిసత్యం,సాల్లూరి గణేష్ గౌడ్, గోవింద శేఖర్,కంపదండి అశోక్, నల్ల సాయికుమార్,శివసారం నరేష్,కౌడ శైలేందర్,సంపంగి నాగరాజు,మహిళలు,సెర్ప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు చీరల పంపిణీ

**సూర్య రాజంపేట**

ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు రాజంపేట మండలంలోని అరగొండ గ్రామంలో మహిళలకు చీరలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ప్రణీత్ రెడ్డి కార్యక్రమాన్ని నిర్వహించారు. చీరల నాణ్యత ఎంతో మెరుగ్గా ఉందని మహిళలు సంతోషం వ్యక్తం చేస్తూ, గతంలో పంపిణీ చేసిన చీరల కంటే ఇవి చాలా మంచి నాణ్యతతో ఉన్నాయని తెలిపారు.

## కోటి ఇందిరమ్మ చీరల పంపిణీ

**పథకాన్ని ప్రారంభించిన ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరలు పథకాన్ని ప్రారంభించిన, మహిళలకు చీరలు పంచిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కామారెడ్డి నియోజకవర్గం మాచారెడ్డి మండల కేంద్రంలో ఆదివారం రోజున ఇంద్రమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ మహిళల ఆత్మగౌరవానికి కోటి చీరలు అందజేస్తున్నామని పేర్కొన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో విడతల వారీగా ఇందిరమ్మ చీరల పంపిణీ చేస్తామని తెలిపారు. కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరలు అందజేస్తామని వ్యాఖ్యానించారు. డ్వాక్రా మహిళల ద్వారా ఇంటింటికి బొట్టు పెడుతూ చీరలు అందిస్తాం అర్హులైన ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరలను అందజేస్తామని పేర్కొన్నారు. దేశంలో రాజకీయ శూన్యత ఏర్పడిన సమయంలో ఇందిరాగాంధీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారని గుర్తుచేశారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ఇందిరాగాంధీ ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఇంద్రమ్మ జయంతి సందర్భంగా ఇందిరమ్మ చీరల పంపిణీని కార్యక్రమం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. బిఆర్ఎస్ హయాంలో పంపిణీ చేసిన చీరలు లబ్ధిదారులు పంటలకు రక్షణగా కట్టేవారు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ చీరలు పండుగలకు శుభకార్యాలకు వేసుకునే చీరలు అందిస్తున్నాం అన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల కు మార్కట్, వడ్ల కొనుగోలు పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ మహేష్

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో మున్సిపల్ కమిషనర్ మహేష్ ఇందిరమ్మ ఇండ్లు మార్కౌట్స్ ఇచ్చారు ఆదివారం ఐదో వార్డ్, ఆరో వార్డు, తొమ్మిదో వార్డులలో ఇందిరమ్మ లబ్ధిదారులకు స్వయంగా మార్కౌట్ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడారు మున్సిపల్ కమిషనర్ మహేష్ ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన మున్సిపల్ కార్యాలయము లో సంప్రదించవచ్చునని తెలిపారు అనంతరం మెప్మా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లింగారెడ్డి పేటలో గల వడ్ల కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు జరపాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్స్ జ్యోతి , శ్రీకాంత్, అంజయ్య అవినాష్, ఆర్పీలు భవాని తదితరులు ఉన్నారు

## హనుమాన్ ఆలయంలో చోరి

**సూర్య- నవీపేట్**



గుర్తుతెలియని దుండగులు మండలం లో గల తుంగిని హనుమాన్ ఆలయం లో శనివారం అర్ధరాత్రి చోరీకి పాల్ప డ్డారు. ఆలయంలో గల హుండీ ని కొంత దూరం తీసుకెళ్లి పగలగొట్టి అందులో గల నగదును అపహరించుకుపోయారు. ఆలయ పూజారి రోజు మాదిరి ఆదివారం తెల్లవారుజామున గుడిలోకి వెళ్లి చూడగా హుండీ లేకపోవడంతో గ్రామస్తులకు సమాచారం అందించాడు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు ఘటన స్థలానికి చేరుకొని గుడి పరిసరాలలో వెతుకుచుండగా పగలగొట్టిన హుండీ కనిపించడంతో పోలీసులకు సమాచారం అందించారు.

## పుస్తె మట్టెలు విస్తరణ...

**సూర్య కామారెడ్డి టౌన్**

తెలంగాణ రాష్ట్రం మున్నూరు కాపు మహాసభ కాచిగూడ హైదరాబాద్ అధ్యక్షులు మణికొండ వెంకటేశ్వరరావు గారి ఆధ్వర్యంలో కామారెడ్డి మండలం రామేశ్వర్ పల్లె గ్రామానికి చెందిన ఎల్లంపల్లి సావిత్రి గంగాధర్ కుమార్తె సంధ్యా గారి వివాహంనకు మ్యారేజ్ బ్యూరో కమిటి పాలకవర్గ సభ్యుల సహకారంతో పుస్తె మట్టెలు వితరణ చేయడం జరిగింది , కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పెట్టి గాడి అంజయ్య జిల్లా ఉపాధ్యక్షులు తోట భూమయ్య రెడ్డి పేట కుల బంధువులు బంధుమిత్రులు పాల్గొనడం జరిగింది.

## మహిళా సంఘాలకు ఇందరమ్మ చీరలు పంపిణీ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండల్ భూంపల్లి గ్రామంలో సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధిమహిళ సంఘంలో ఉన్న ప్రతి ఒక్కరికి ఇందరమ్మ చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సాధికారత కోసం తెలంగాణ ప్రభుత్వం కోటి మహిళా శక్తి చీరలను పంపిణీ చేసినట్టు తెలిపారు. సమాజంలో మహిళల గౌరవం ఆత్మవిశ్వాసం పెంపొందించే దిశగా ప్రభుత్వం తీసుకున్న ప్రగతిశీల పథకం అని వెల్లడించారు. మొదటి విడత నవంబర్ 19 నుంచి డిసెంబర్ 9 వరకు గ్రామీణ ప్రాంతంలో పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల సంబురం

**- కోటి చీరల మహెూత్సవం..!**

**- కాంగ్రెస్ పార్టీ నాయకులు వెల్లుట్ల సంతోష్ కుమార్ జక్కుల**

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండలం వెల్లుట్ల గ్రామంలో ఆదివారం పండుగ వాతావరణం నెలకొంది. కాంగ్రెస్ ప్రభుత్వ మహత్తర సంకల్పం అయిన కోటి మంది మహిళలకు కోటి చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా, మహిళా సంఘాలకు ఇందిరా శక్తి చీరలను ఘనంగా అందజేశారు. స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు వెల్లుట్ల సంతోష్ కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ మహిళల సంక్షేమమే మా ప్రభుత్వానికి ప్రాముఖ్యత. ప్రతి మహిళకు ఇంటికి వెళ్లి నాణ్యమైన చీరలను అందించడం మా ప్రభుత్వ సంకల్పం. పేద మహిళల గౌరవం, అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ చీరల పంపిణీ ప్రారంభించాం అని తెలిపారు. అలాగే ఆయన గత ప్రభుత్వాన్ని ఎత్తిచూపుతూ గత ప్రభుత్వం పేదలు, మహిళల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించింది. అయితే సీఎం రేవంత్ రెడ్డి మహిళల కోసం మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత ఆర్టీసీ ప్రయాణ సౌకర్యం వంటి ఎన్నో ప్రజాహిత కార్యక్రమాలను అమలు చేస్తున్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేర్చే బాధ్యతాయుత ప్రభుత్వం ఇది అని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని మహిళలను, ప్రజలను పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెల్లుట్ల సంతోష్ కుమార్ తో పాటు బీసీ సెల్ మండల అధ్యక్షుడు కమ్మరి భాస్కర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు యామ సాయిలు, ఉపాధ్యక్షుడు ఎండపల్లి రవి, గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలు భాగ్యతో పాటు అనేక మంది మహిళా సంఘం సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళల శక్తికే ప్రాధాన్యత ..కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పమే దానికి ఆదర్శం అని కాంగ్రెస్ పార్టీ నాయకులు వెల్లుట్ల సంతోష్ కుమార్ జక్కుల అన్నారు.

## విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ

**సూర్య కమ్మర్‌పల్లి**

కమ్మర్ పల్లి మండలం చౌటుపల్లి గ్రామం లోని బిసి హాస్టల్లోని విద్యార్థుల కు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిజామాబాద్ వారి ఆధ్వర్యంలో చైర్మన్ బుస్సా ఆంజనేయులు,బిసి వెల్ఫేర్ అధికారి నరసింహ ఆదివారం 100 దుప్పట్లను పంపిణీ చేశారు.